


# PFBI Insights

**JUNE, 2023**

< Back

# ఫామిలీ ఆఫీసు గురించి తరచుగా అడిగే ప్రశ్నలు (PART - B)

### ప్ర.7 కుటుంబ వ్యాపారంలో జీవన శైలి అవసరాలు కోసం ఫామిలీ ఆఫీసు ఎల్లాగ ఉపయోగపడుతుంది?

ఫామిలీ ఆఫీసు సమకూర్చే ముఖ్యమైన జీవనశైలి సేవలు


- దైనందిన అవసరాలకు సహాయంగా ఉండటం- ప్రయాణాలకు ఏర్పాట్లు, సాంఘిక ఉత్సవాలు, సంఘటనలకి ప్రణాళిక రచించటము, గృహ నిర్వహణ మొదలైనవి.
- గృహ సేవకుల పై పర్యవేక్షణ, సేవలు సమకూర్చే వాళ్ళతో బేరసాలు, సంధానించటము.
- జీవన శైలి అవసరాలు ఎవైనా సాఫీగా ర్ధసమసమర్ధవంతంగా నిర్వహించటము.
- ప్రత్యేక విలాసవంతమైన అవసరాలు, ప్రవేటు విమానాలు. విలాసవంతమైన పడవలు, నిర్వహించటము
- సెలవల ప్రణాలికలు, కుటుంబ యాత్రలు, సంబరాలు, పండగలు, అచార, మత సంబంధమైన కార్యక్రమాల నిర్వహణ,

మొత్తం మీద జీవన శైలి దైనందిన కార్యక్రమాలు నిర్వహిస్తూ కుటుంబ సభ్యులు తమ కాలాన్ని వ్యాపారానికి వారికి ఇష్టమైన తదితర వ్యాపకాల్లో గడపడానికి అవకాశం కల్పించ టం.



### ప్ర.8 రిస్కు మేనేజ్మెంట్ కి ఫామిలీ అఫీసు ఎల్లా ఉపయోగిస్తుంది?

- ఫామిలీ అఫీసు వ్యాపారంలో పొంచిఉన్న ప్రమాదాలని గుర్తిస్తుంది. అందు కోసం రిస్క్ నిర్వహణ వ్యూహం రచిస్తుంది.
- మార్కెట్లో సంభవించే ఊహకందని రిస్కులు పసిగట్టి పరిష్కారాలు సూచిస్తుంది.
- భౌగోళికమైన మార్పులు, సైబర్ నేరాలకి సంబంధిచిన రిస్కులు గుర్తిస్తుంది.
- భీమా ప్రణాలికలు, సముచిత భీమా పధకాలు గుర్తిస్తుంది. భీమా దావాలను (claims) నిర్వహిస్తుంది.




**రాథ్చైల్డ్ కుటుంబం** యూరప్లో ఆర్ధిక, పెట్టుబడులకి సంబంధిచి దీర్ఘ చరిత్ర కలిగి ఉన్నది. రాథ్చైల్డ్ అనే ఫామిలీ ఆఫీసు సంపద నిర్వహణ, వ్యాపార ప్రయోజనాలకి స్థాపించింది. ఈ కంపెనీ రిస్కు మేనేజ్మెంట్ సేవలు అందిస్తుంది.

- సైబర్ దాడులను గుర్తించి, ఒక రక్షక బృందాన్ని ఏర్పాటు చేసింది. ఇది కుటుంబ ఆస్తులను సున్నితమైన (Sensitive) సమాచారం కాపాడుతోంది.
- పేరు ప్రతిష్టలు కాపాడుకోవటం ఒక రిస్కు. ఈ కంపెనీ చాల కీర్తి గడించింది .సెన్సిటివ్ సమాచారం చోరీ అవ్వటం నించి రక్షించే పద్ధతి ప్రవేశపెట్టబడింది.
- సంక్షోభ (crisis) నిర్వహణ విధానము, పత్రికా మాధ్యమాల్లో వ్యతిరేక ప్రచారం జరగకుండా దృఢమైన పద్ధతి ప్రవేశ పెట్టబడింది.
- రోత్స్చైల్డ్ కుటుంబం ఎదుర్కొన్న మరో ప్రమాదం ఏమిటంటే, వారి ఉన్నత స్థాయి స్థితి మరియు సున్నితమైన ఆర్థిక లావాదేవీలలో పాల్గొనడం వల్ల ప్రతిష్ట దెబ్బతినే అవకాశం ఉంది. ఈ ప్రమాదాన్ని నిర్వహించడానికి,ప్రతికూల ప్రెస్‌ను నిర్వహించడానికి మరియు వాటాదారులతో కమ్యూనికేట్ చేయడానికి ప్రోటోకాల్‌లను కలిగి ఉన్న ఒక బలమైన సంక్షోభ నిర్వహణ ప్రణాళికను ఏర్పాటు చేసింది.

కుటుంబం యొక్క పబ్లిక్ ఇమేజ్‌ను పర్యవేక్షించడానికి మరియు నిర్వహించడానికి మరియు వారు సానుకూల దృష్టిలో ఉన్నట్లు నిర్ధారించడానికి కుటుంబ కార్యాలయం కూడా కుటుంబం యొక్క పబ్లిక్ రిలేషన్స్ టీమ్‌తో కలిసి పని చేస్తుంది

### మార్స్ ఇంక్

మార్స్ ఒక యూ.ఎస్ లో స్థాపింపబడిన ప్రపంచవ్యాప్తమైన కాండీలు, పెంపుడు జంతు గ్రాసం తయారీ కంపెనీ. ఈకంపెనీ ఆర్ధిక అస్థిరత్వం మార్కెట్లో పోటీ, నియంత్రణల అనుపాలనా అనే సమస్యలు ఎదుర్కొంటోంది. ఇందుకోసం మార్స్ ఎడ్జి అనే ఫామిలీ ఆఫీసు స్థాపించింది. ఈ ఆఫీసు పెట్టుబడుల నిర్వహణ, రిస్కు నిర్వహణ, ఇంకా ఆర్ధిక, వ్యాపార ప్రయోజనాలకు సేవలందిస్తుంది.

మార్స్ ఎడ్జి ముందు సంభవించ బోయే రిస్కుల పై నిఘా పెడుతుంది. ఆ రిస్కులను అధిగమించేందుకు వ్యూహాలను అమలు చేస్తుదంది.

చాల భారమైన సమస్య ఏంటంటే ప్రపంచ వ్యాప్తంగా నిరంతరం మార్పు చేందే కఠిన చట్ట నిబంధనలు.ఇందుకోసం మార్స్ బయటి నిపుణుల సహాయంతో ఎడ్జి ఒక సమగ్రమైన అనుపాలనా విధానాన్ని ప్రవేశ పెట్టింది. దీనివల్ల నియంత్రణ నిబంధనలు ఎప్పటికప్పుడు చట్టాలను పరిశీలించి కంపెనీ అన్నివిధాల పాటించి జాగ్రత్త పడుతోంది.

### ప్ర.9 కుటుంబ పాలనా విధనములో ఫామిలీ ఆఫీసు పాత్ర ఏమిటి?

- ఫామిలీ ఆఫీసు ఉపయుక్తమైన పాలనా విధానాన్ని (కుటుంబ రాజ్యాంగం) నిపుణులు, అనుభవజ్ఞులు ఐన వారి మార్గదర్శికత్వంలో తయారు చేసి నిర్వహిస్తుంది.
- సంభాషణావిధానము, పారదర్శికము, జవాబుదారీ తనము కలిగిన పాలనా వ్యవస్థ నెలకొల్పటము
- కుటుంబ రాజ్యాంగ రచన, అమలు, నవీకరణ
- వివిధ కుటుంబ సభా వేదికలు, ఫామిలీ కౌన్సిలు, ఓనర్స్ కౌన్సిలు, NBFF ల సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించటము
- కుటుంబ సభ్యులకు ఎప్పటికప్పుడు వ్యాపార సంబంధమైన సమాచారం, కుటుంబ సంబంధమైన సంఘటనల సమాచారము తెలపటం.
- కుటుంబ సమావేశాలకి సంబంధించిన రికార్డులు జాగ్రత్త పెట్టటము, తీర్మనాలు రికార్డు చేసి అమలు పరచటము.

### ఫోర్డ్ మోటర్స్

ఫోర్డ్ మోటర్ కంపెనీ ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన కుటుంబ యాజమాన్యంలో నిర్వహింపబడుతున్న 100 సంవత్సరాలు పైబడి నడుస్తున్న కార్ల తయారీ కంపెనీ. ఈ కంపెనీ ఫోర్డ్ గవర్నెన్స్ ఆఫీసు (FFGO) పాలనా విధానాన్ని నిర్వహించేందుకు నెలకొల్పింది. ఈ అఫీసు సంభాషణా ప్రక్రియ, విద్యా విధానం, సంఘర్షణల పరిష్కారము, నిర్ణయ పద్ధతి, పాలసీలు తయారు చెయ్యటము,వాటిని అమలు చేయటము FFGO నిర్వహిస్తుంది. వివిధ రకాల రికార్డులు పదిలపరుస్తుంది.

- ఇది ప్రతీ కుటుంబ సభ్యునిగురించి వివర దస్త్రం database తయారు చేస్తుంది. అందులో వాళ్ళ వ్యక్తిగత సమాచారం, వ్యాపారంలోను, కుటుంబం లోను వాళ్ళ బాధ్యతలు, పొందుపరుస్తారు.
- కుటుంబ ఆస్తులు, ట్రస్టులు, ఫౌండషన్ కి సబంధిచిన వివరాలు డాక్యుమెంటులు భద్రపరుస్తారు.
- కుటుంబ సమావేశాలు, సంఘటనలకి సంబంధిచిన
- సమాచారము, మీటింగుల అజెండా, మినిట్లు, హాజరు పట్టీలు, భద్రపరుస్తారు. పాలనా వ్యవస్థలో ప్రధాన అంశాలు, వారసత్వ సంక్రమణ, ఎస్టేట్ ప్రణాళిక దాతృత్వ, దాన కార్యక్రమాల వివరాలు కుటుంబ సభ్యులకి తెలియబరిచి అందుబాటులో ఉంచటము దీని ఉద్దేశ్యము.
- పాలనా విధానాలు, పద్ధతులు, వంటి కీలక సమాచారం ఉంటుంది. కుటుంబ సభ్యుల ఉద్యోగాలు, జీతాలు, యాజమాన్య స్థితి,మార్గదర్శికాలు అందుబాటులో ఉంచటంవల్ల పారదర్శికత, జవాబుదారితనం, న్యాయపద్ధతీ, సమకూర్చబడి వివాదాలు తలెత్తకుండా నివారింపబడతాయి.

### ప్ర.10 ఫామిలీఅఫీసు నిర్వహణలో సమస్యలు ఏమిటి?

a. కర్చు. ఫామిలీ ఆఫీసు నిర్వహణ చాలా కర్చుతో కుడుకున్న విషయము. ముఖ్యంగా సింగిల్ ఫామిలీ అఫీసు. నిపుణులు . అనుభవజ్ఞులైన వారిని నియమించు కోవటము, వ్యవస్థ నెలకొల్పటము నిర్వహణ కర్చులు భారంగా ఉంటాయి.
b. ఒక సంపన్న కుటుంబంలో సభ్యుల ఆర్ధికావసరాలు ప్రత్యేకంగా ఉంటాయి. వాళ్ళ అవసారాలు భిన్నంగా ఉండటంవల్ల వాటిని తీర్చాలంటే ప్రత్యేక నైపుణ్యాలు, పన్ను , ఎస్టేట్ ప్లానింగులూ ఉండాలి,పెట్టుబడి రంగాలు కూడా భిన్నంగా ఉంటాయి. ఇది సంక్లిష్ఠత.
c. కుటుంబంలో అంతర్గత పరిణామాలూ ఆర్ధిక వ్యవహారాలు, చిక్కు సమస్యలని సృష్టిస్తాయి. సభ్యులకి వివిధ రకాలైన ప్రాధాన్యాలు ఉంటాయి, వాళ్ళ అనుభవాలు, జీవన స్థాయికి సంబంధిచిన జీవన శైలులు వేరుగా ఉంటాయి.
d. అధికార నియంత్రణా, నిబంధనలను అమలు పరచటం కష్ఠంగా ఉంటుంది. అందులోను మల్టి ఫామిలీ ఆఫీసు పర్యవేక్షణ నిబంధనలు కఠినంగానూ వేరు వేరు పరిధుల్లో ఉంటాయి.
e. వారసత్వ ప్లానింగు వేరు వేరు తరాలకు, బదిలీ చేసి కొనసాగింపు ఒక సమస్య. వారసత్వ ప్రణాలిక, సంక్రమణ, నిర్వహణా చాలా జగ్రత్తగా చేయాలి.




### ప్ర 11. తరువాతి తరం సభ్యులు ఫామిలీ ఆఫీసుని ఎల్లా తీర్చి దిద్దగలరు ?సంపదని, వారసత్వ విలువలని ఎల్లా రక్షించగలరు? వజ్ఞులు ఐన అధికారులు, సాంకేతికత, వ్యవస్థ నెలకొల్పటం, నిర్వహణ చాలా భారమైన కర్చులు.

a. ప్రధమంగా ఫామిలీ ఆఫీసు నిర్వహణ అప్పగించేముందు, తరువాతి తరం సభ్యులకు ఆర్ధిక నిర్వహణలో తర్ఫీదు ఇవ్వాలి. ఒక వెల్త్ మనేజిమెంటు కంపెనీలో కొంతకాలం పనిచేయటం, పెట్టుబడులు, విస్తరణ రంగాలలో నైపుణ్యం వివిధ జాగత్తలు ముఖ్యమైనవి.
b. వాళ్ళకి విలువలలో కుటుంబ కార్యాలయంలో ప్రత్యేక విద్యా కార్యక్రమం నిర్వహించాలి.
c. యువతరం సాంకేతికత, డిజిటల్ పరిజ్ఞానం, కృత్రిమ మేధ, విశ్లేషణా నైపుణ్యం పెంచుకొని లోతైన విశ్లేషణలతో ఫామిలీ ఆఫీసుని అభివృధి చెయ్యాలి.
d. సంపద పరిరక్షణ, విలువలు, వంటి విషయాలలో నేర్చుకోవటం ఆచరణలో పెట్టటము ముఖ్యం. అందుకని ఉన్నత విద్యా ప్రమాణాలు MBAకలిగి ఉండాలి.
e. వాళ్ళు మంచి సంభాషణా నైపుణ్యం, సాఫ్ట్ స్కిల్ల్స్, భావోద్వేగ నియత్రణ emotional intelligence కలిగి ఉండాలి. దీనికి కుటుంబ సాన్నిహిత్యం, ఐకమత్యం, చాలా ముఖ్యం.
f. వారికి సమగ్ర జ్ఞానాన్ని నేర్చుకోవడానికి కావలసిన అనుభవాలను పుష్కలంగా అందించడం

ఫామిలీ అఫీసు నిర్వహణలో యువతరం అత్యంత సమర్ధత, విలువలు సమకూర్చగలదు. అందుకని యువతరానికి సముచిత తర్ఫీదు ఇప్పించాలి.